ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్

సంగారెడ్డి మున్సిపాలిటీ మార్చి 12, ప్రభాతవార్త : సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు బుధవారం మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, స్కీమ్ లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం(ఎల్ఆర్ఎస్) దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో లేఅవుట్ల రెగ్యులరైజేషన్ కోసం ప్రజలు దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో, వాటిని త్వరగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ నెల 31లోపు పూర్తి ఫీజు చెల్లించిన వారికి 25 రిబేట్ వర్తిస్తుందని స్పష్టమైన సమాచారం అందించాలని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటుచేసి, టాంటాం ద్వారా ప్రచారం నిర్వహించాలని సూచించారు. ప్రతి పట్టణం, గ్రామంలో 100 పన్ను వసూలు చేయాలనే లక్ష్యంగా పన్ను వసూలు చేయాలనీ తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీరాజ్ అధికారి సాయిబాబా, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విధినిర్వహణలో పోలీసులు నిర్లక్ష్యం చేయొద్దు :

జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్

జోగిపేట, మార్చి 10, ప్రభాతవార్త:

పోలీసులు విధి నిర్వహణలో నిబద్ధతో పనిచేయాలని, స్టేషన్‌కు వచ్చినవారితో మర్యాదగా మెసలుకోవాలని జిల్లా ఎస్పీ పారితోష్‌పంకజ్ సూచించారు. బుధవారం జోగిపేట పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలను పరిశీలించారు. అండర్ ఇన్విస్టిగేషన్ కేసులు సాధ్యమైనంత తక్కువగా ఉండేలా చూసుకోవాలన్నారు. వాహనాల తనిఖీ తరచుగా చేస్తుండాలని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వరన్యాయం జరిగేలా వారికి అండగా ఉండాలని సూచించారు. బాధితుల సమస్యలు ఓపికగా విని వారిని సముచిత న్యాయం జరిగేలా చూడాలన్నారు. పోలీసులకు ఫిట్నెస్ చాలా అవసరమని, ప్రతిఒక్కరు ఫిట్‌గా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంబడి ఎస్పీ ఇన్స్‌పెక్టర్ విజయ్‌క్రిష్ణ, జోగిపేట ఎస్‌హెచ్‌ఓ పాండు తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

-సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

కంది, మార్చి 12, ప్రభాతవార్త: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తచేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. బుధవారం మండల పరిధిలోని చేర్యాలలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్దిదారులకు, అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. చేర్యాల గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు గ్రామంగా ఎంపిక చేశామన్నారు. గ్రామానికి 65 ఇళ్లు మంజూరు కాగా 12 బేస్‌మెంట్ స్థాయిలో ఉన్నట్లు, మూడు నిర్మాణ స్థాయిలో ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ప్రతి ఇంటిని 400 చదురపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించుకోవాలని కలెక్టర్ లబ్దిదారులకు సూచించారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి చలపతిరావు, ఏఈ మాధవరెడ్డి,తహసీల్దార్ విజయలక్ష్మి, రెవున్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుంజోటిలో విచారణ చేపట్టిన ట్రైనీ కలెక్టర్

గుంజోటిలో విచారిస్తున్న ట్రైనీ కలెక్టర్ మనోజ్

న్యాల్‌కల్, మార్చి 12, ప్రభాతవార్త: ప్రజావాణిలో ప్రభుత్వ భూములపై వచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం జిల్లా ట్రైనీ కలెక్టర్ మనోజ్ గ్రామానికి చేరుకుని విచారణ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ రాంరెడ్డి, తహసీల్దార్ భూపాల్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

'ఎల్ఆర్ఎస్'ను సద్వినియోగం చేసుకోవాలి : ఆర్డీవో

ఎల్ఆర్ఎస్ హెల్ప్‌డెస్క్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో పాండు

జోగిపేట, మార్చి 10, ప్రభాతవార్త: ప్రభుత్వం ఇచ్చిన ఎల్ఆర్ఎస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అందోలు-జోగిపేట ఆర్డీవో పాండు సూచించారు. బుధవారం అందోలు-జోగిపేట మున్సిపాలిటీలో ఎల్ఆర్ఎస్‌కు సంబంధించిన హెల్ప్ డెస్క్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో ఎల్ఆర్ఎస్‌కు సంబంధించి ఎన్ని దరఖాస్తులున్నాయి, వాటిలో ప్రొహిబిటెడ్ జాబితాలో ఎన్ని ఉన్నాయి, మిగతావి ఎన్ని అనే వివరాలను కమిషనర్ తిరుపతిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంతమంది ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారో తెలుసుకుని, 25శాతం రాయితో ఉన్నందున అందరూ వినియోగించుకునేలా చూడాలని ఆయన ఆదేశించారు. ఇందులో శానిటరీ ఇన్స్‌పెక్టర్ వినయ్, మున్సిపల్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సింగూరు కార్యదర్శిపై డిఎల్‌పిఓ విచారణ

-డిపికోకు నివేదిక అందిస్తాం

సింగూరు గ్రామస్థులతో మాట్లాడుతున్న డిఎల్‌పిఓ అనిత

పుల్‌కల్, మార్చి 12, ప్రభాతవార్త: ఉమ్మడి పుల్‌కల్ మండలంలోని సింగూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి రంగయ్యపై వచ్చిన అవినీతి ఆరోపణలపై బుధవారం డిఎల్‌పిఓ అనిత గ్రామంలో విచారణ నిర్వహించారు. పంచాయతీకి రావాల్సిన నిధులను దుర్వినియోగం చేయడమే కాకుండా ప్రజల వద్ద వసూలు చేసే పన్ను డబ్బులను సైతం సొంతానికి వాడుకుటున్నారని ఆరోపిస్తూ ఈ నెల 10న పుల్‌కల్ ఎంపిడిఓకు గ్రామస్థులు ఫిర్యాదు చేయగా డిపిఓ ఆదేశాల మేరకు డిఎల్‌పిఓ గ్రామంలో విచారణ నిర్వహించి నివేదికలను డిపిఓకు పంపించారు. విచారణ చేపట్టేందుకు చేరుకున్న డిఎల్‌పిఓ అనితకు గ్రామస్థులు మారో మారు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ

నర్సాపూర్, మార్చి 12. ప్రభాతవార్త : భయం, వత్తిడి లేకుండా పదవ తరగతి విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులవ్వాలని మండల వ్యవసాయాధికారి దీపిక అన్నారు. బుధవారం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మిట్టపల్లి దీపిక సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ ఏవో దీపిక అమ్మ మిట్టపల్లి లక్ష్మి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ మేరకు పదవ తరగతి విద్యార్థుల పరీక్షలకు అవసరమయ్యే పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిళ్లు, స్కేల్స్, హాల్ టికెట్ కవర్స్, పౌచ్‌తో పాటు ఇతర వస్తువులు పంపిణీ చేశారు. 64 మందికి ఈ పరీక్ష మెటీరియల్స్‌ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దీపికతోపాటు అమ్మ మిట్టపల్లి లక్ష్మి, ఉపాధ్యాయ సంఘం నాయకులు సౌమ్యా నాయక్, వీరేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎన్ఆర్ఈజిఎస్ పనులను త్వరగా పూర్తిచేయాలి

సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లాలో ఎంఎన్ఆర్ ఈజీఎస్ కింద చేపట్టిన పనులను ఈనెల చివరికల్లా పూర్తి చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం పంచాయతీరాజ్, డిఆర్డీఓ శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్‌తో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో పంచాయతీరాజ్‌శాఖలో ఎంఎన్ఆర్ ఈజీఎస్ కింద చేపడుతున్న పనులు సీసీ రోడ్లు, డ్రైనేజీ, అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో సీసీ రోడ్డు పనులు గుర్తించి తర్వగా ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. ఆర్థిక సంవత్సరం ముగిసేలోపే ప్రాధాన్యత ప్రకారం అన్ని పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్వాలిటీ క్వాంటిటీకి పెద్ద పీట

ఎలాంటి కల్తీ లేకుండా పోలీసు పెట్రోల్ పంపులో స్వచ్ఛమైన పెట్రోల్, డీజిల్ లభిస్తుందని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అన్నారు. తెలంగాణ స్టేట్ పోలీసు వెల్ఫేర్ సొసైటీ ద్వారా సిద్దిపేట పట్టణ శివారులోని పొన్నాల గ్రామ పోలీసు కన్వెన్షన్ సెంటర్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపును ఆయన సీపీ డాక్టర్ అనురాధతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. క్వాలిటీ క్వాంటిటీకి పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. పోలీసు పెట్రోల్ పంపు ద్వారా వచ్చే ఆదాయాన్ని పోలీసు శాఖ సిబ్బంది వెల్ఫేర్ కార్యక్రమాలకు ఉపయోగించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు సుభాష్ చంద్రబోస్, మధు, పురుషోత్తంరెడ్డి, సతీష్, రవీందర్, విష్ణుప్రసాద్, రాజేష్, కిరణ్, శ్రీధర్‌గౌడ్, వాసుదేవరావు, ఉపేందర్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మనుచౌదరి

ఎల్ఆర్ఎస్ 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లాలో ఎల్ఆర్ఎస్ ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపిఓ, ఎంపిడివో, లేఔట్ యజమానులతో ఎల్ఎఆర్ఎస్-2020పైన జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్‌తో కలిసి నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ రుసుంపై 25 శాతం తగ్గింపు రాయితీ ప్రకటించిందని, ఈతగ్గింపు రాయితీ ఈనెల చివరి వరకు ఉంటుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2020లో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్లాటు యజమానులు ఈనెల 31లోగా 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోని పూర్తి ఫీజు చెల్లించాలన్నారు.ప్రోహిబిషన్ ల్యాండ్ గవర్నమెంట్ ఎండోమెంట్ ఇరిగేషన్ ల్యాండ్‌లలో లేఅవుట్ ఉన్నవి చెక్ చేసుకోవాలని అధికారులకు సూచించారు.ప్లాట్ యజమానులకు ఎల్ఆర్ఎస్ తప్పనిసరిగా చేయించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిపివో దేవకీదేవి, డిటి సిపిఓ వందనం తదితరులు పాల్గొన్నారు.

బిటి రోడ్ల నిర్మాణానికి రూ.45 కోట్లు మంజూరు

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

సిద్దిపేట నియోజకవర్గంలో గత బిఆర్ఎస్ సర్కార్‌లో మంజూరైన బిటి రోడ్ల నిర్మాణ పనులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేశారని.. రద్దుచేసిన పనులను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరగా అనుమతులు ఇచ్చినట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ సర్కారులో మంజూరైన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేసిందన్నారు. గత ప్రభుత్వం నియోజకవర్గంలో బిటి రోడ్ల నిర్మాణానికి రూ.45 కోట్లు మంజూరు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిన పనులను ప్రారంభం చేయాలని ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకెళ్లగా రద్దు చేసిన పనులు ప్రారంభించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. వెంటనే టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రామంచ చంద్లాపూర్ పిఆర్ రోడ్డు నుంచి సిరిసిల్లకు అనుసంధానం చేసే రోడ్డు వరకు బిటి రోడ్డు డ్రైనేజీ నిర్మాణంకు రూ.1 కోటి రూ.47 లక్షలు, పెద్దకోడూరు నుంచి చిన్నకోడూరు గ్రామం వరకు రాజీవ్ రహదారిని కలిపి రోడ్డుకు రూ. కోటి 52 లక్షలు, కిష్టాపూర్ గ్రామం ఎస్సీ కాలనీ నుంచి గుండారం వరకు రోడ్డు మీద బిటి రోడ్డు నిర్మాణంకు రూ.2 కోట్ల 65 లక్షలు, హుస్నాబాద్ రోడ్డు నుంచి మిట్టపల్లి, మందపల్లి రోడ్డు వరకు బిటి రోడ్డుకు రూ.4 కోట్లు, బక్రిచెప్యాల నుంచి దర్గా, దుద్దెడల వరకు రూ.3 కోట్ల 43 లక్షలు, గట్లమల్యాల రోడ్డు నుంచి అరెపల్లి మీదుగా కొండరాజుపల్లి వరకు బిటి రోడ్డుకు రూ.4 కోట్లు, రంగాయిపల్లి నుంచి తెనుగువానిపల్లి బిటి రోడ్డుకు రూ.2 కోట్లు, మాచాపూర్ రంగాయపల్లి పిఆర్ రోడ్డు నుంచి జంతు హాస్టల్ ద్వారా బిటి రోడ్డుకు రూ. కోటి 23 లక్షల చొప్పున నిధులు మంజూరు వచ్చినట్లు వివరించారు. అలాగే మరికొన్ని గ్రామాలకు బిటి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు వచ్చినట్లు తెలిపారు.

కూడవెల్లి వాగులోకి నీటిని విడుదల చేయండి

-ఎఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్ టౌన్, మార్చి 12 (ప్రభాతవార్త): గజ్వేల్ మండలంతో పాటు దుబ్బాక నియోజకవర్గం, సిరిసిల్ల నియోజకవర్గంలోని పలు గ్రామాల రైతులకు వరప్రధాయిని అయిన కూడవెల్లి వాగులోకి మల్లన్నసాగర్ ద్వారా వెంటనే నీటిని విడుదల చేయాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ కోరారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కూడవెల్లి వాగు పరివాహక ప్రాంతం పొడవునా వేలాది ఎకరాల్లో వరి నాట్లు వేయడం జరిగిందని అన్నారు. పంట పొట్టకొస్తున్న దశలో నీటి వినియోగం ఎక్కువగా ఉంటుందని, నీళ్ల కోసం రైతులు ఆశగా ఎదిరిచూస్తున్నారని తెలిపారు.మూడు నాలుగు సంవత్సరాలుగా రైతులు కోరిన వెంటనే అప్పటి కప్పుడు కొడకండ్లవద్ద కాలువ తవ్వి కూడవెల్లి వాగులోకి నీళ్లు విడుదల చేయడం జరిగిందన్నారు. వాగులో నీళ్లు ఇంకిపోవడంతో దీనిపై ఆధారపడి పంట వేసుకున్న రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెంటనే అనుమతి ఇచ్చి వాగులోకి నీళ్లు విడుదల చేయాలని కోరారు. వాగులోకి నీళ్లు విడుదల చేయడం ద్వారా పరివాహక ప్రాంత రైతులకేకాకుండా అనేక గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉందన్నారు. అధికారులు, మంత్రి వెంటనే నీటిని విడుదల చేయాలన్నారు. లేనిపక్షంలో రైతుల పక్షాన పోరాడతామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు కోల్కురి నరసింహారెడ్డి

ఎమ్మెల్యే సునీతారెడ్డి మాటలు అర్థరహితం

ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు కోల్కురి నరసింహారెడ్డి

పటాన్‌చెరు, మార్చి 12, ప్రభాతవార్త: నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డికి గతంలో ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రిగా అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని,ప్యారానగర్ డంపింగ్‌యార్డుతో కాంగ్రెస్ పార్టీ మహిళలకు అన్యాయం చేసిందని మాట్లాడడం అర్థరహితం అని సంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు కోల్కురి నరసింహ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన పటాన్‌చెరు పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... పటాన్ చెరు పట్టణంలో బీఆర్ఎస్ మహిళా దినోత్సవం సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ మహిళలకు అన్యాయం చేసిందని పలు పత్రికల్లో నివ్వెరపోయామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సునీతా లక్ష్మామారెడ్డికి 4 సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీ, 2సార్లు మంత్రిగా అవకాశం ఇచ్చిందని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల పట్ల, వారి జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వచ్చారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎంతగానో కృషి చేస్తుందని చెప్పారు. మహాలక్ష్మీ పథకం, ఉచిత బస్సు, గృహలక్ష్మి, ఉచిత విద్యుత్, 500లకే గ్యాస్, మహిళా క్యాంటీన్లు ఇలా అనేక పథకాలు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీపై నిందలు మోపడం సరి కాదని అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుండి బీఆర్ఎస్ పాలనలో ఒక్క మహిళకు మంత్రి పదవి ఇవ్వలేదని తెలిపారు. నర్సాపూర్ ప్యారానగర్ డంపు యార్డు తెర వెనుక అప్పటి బీఆర్ఎస్ పాలనలో సునీతా లక్ష్మామారెడ్డికి మహిళా కమిషన్ ఛైర్మన్ ఎరాగావేసి బీఆర్ఎస్‌పాలనలో అన్ని అనమతులు తెచ్చుకున్నారని తెలిపారు. అనుమతులు ఇచ్చిన వారే రొడ్డెక్కడం చూసి పటాన్ చెరు, నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళా మణులను అన్ని విధాలుగా అదుకొని ఆదరిస్తుందని నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు యువరాజ్, సాయిలు ముదిరాజ్, అక్షితు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో ఇఫ్తార్ విందు

సంగారెడ్డి మున్సిపాలిటీ మార్చి 12, ప్రభాతవార్త : సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో గల రాయల్ కాలనీలో బుదవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కాలనీవాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్ కార్యక్రమంలో ఇఫ్తార్‌తో పాటు భోజన ఏర్పాట్లు కూడా చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 11వ ఉపవాస రోజును పురస్కరించుకొని ఇఫ్తార్ విందు తో పాటు భోజన ఏర్పాట్లు కూడా చేయడం జరుగుతుందని అన్నారు.

బాల్య వివాహాల రహిత జిల్లాగా మెదక్ జిల్లాను తీర్చిదిద్దాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

సంగారెడ్డి బ్యూరో, మార్చి 12 ప్రభాతవార్త:

బాల్యవివాహాల రహిత జిల్లాగా మెదక్ జిల్లాను తీర్చిదిద్దాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమల సుహాసినిరెడ్డి, జడ్పీ సీఈవో ఎల్లయ్య, డీడబ్ల్యూవో హైమావతి, అడిషనల్ డీఆర్డీఈవో సరస్వతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ విజయలక్ష్మి, ఎస్సీ సంక్షేమ అధికారిణి శశికళ, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, మెప్మా పీడీ ఇందిరా, సీడబ్ల్యూసీ చైర్మన్ ఉప్పలయ్యతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ, ముందుగా మహిళా మణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు సంఘటితంగా పోరాడాలని, మన దేశ ప్రధానిగా పనిచేసిన ఇందిరా గాంధీ ఒక మహిళ అని, మహిళలందరూ ఉన్నత పదవులు అధిరోహిస్తూ రాణిస్తున్నారన్నారు. మన దేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలలో మహిళా సాధికారత దిశగా ముందుకు పోతుందని తెలిపారు. వరకట్న, గృహహింస కేసులు అరికట్టడానికి నడుం బిగించాలన్నారు. మహిళలు ఇంటా, బయట సమానత్వంతో పాటు ఏకత్వంతో జీవితంలో ముందుకు వెళ్లాలన్నారు. ఆడ, మగ మధ్య వ్యత్యాసం చూడకూడదన్నారు. గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసినిరెడ్డి మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అనేక అవకాశాలు కల్పిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. రాచరిక వ్యవస్థలోనూ మహిళలకు సముచిత స్థానం ఉండేదని, సమాన పని గంటలు, సమాన వేతనం గురించి గతంలో సంఘటిత పోరాటమే ఈనాటి స్ఫూర్తిదాయకమని తెలిపారు. మహిళా సాధికారత దిశగా ముందుకు పోవాలన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఎంతగానో అలరించాయి. ఐడీవోసీని నిత్యం పరిశుభ్రంగా ఉంచుతున్న మహిళా శానిటేషన్ సిబ్బందిని, మహిళా పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సత్కరించి, బహుమతులు అందజేశారు. అదే విధంగా వివిధ శాఖలకు చెందిన మహిళా అధికారులను, ఉత్తమ మహిళా ఉద్యోగులను ప్రశంసాపత్రాలతో పాటు బహుమతులను ప్రధానం చేశారు. ఇందిరాగాంధీ స్టేడియంలో ప్రత్యేకంగా క్రీడలు నిర్వర్తించడం జరిగింది. ఈ క్రీడలలో గెలిచిన వారికి ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ రాజ్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవోలు స్వరూప, హేమ భార్గవి, వెంకటరమణ, పద్మలత, జిల్లాలోని ఐసీడీఎస్ సూపర్వైజర్‌లు, అంగన్వాడీ టీచర్లు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ రాహుల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డి

విజేతలకు మోమోంటో అందిస్తున్న సిపి డాక్టర్ అనురాధ

మహిళల సమానత్వం ఇంటినుంచే ప్రారంభం కావాలి

సిపి డాక్టర్ అనురాధ

సిద్దిపేట రూరల్, మార్చి 12,ప్రభాతవార్త : మహిళల సమానత్వం ఇంటి నుంచే ప్రారంభం కావాలని సీపీ డాక్టర్ అనురాధ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా బుధవారం పోలీసు కన్వెన్షన్ సెంటర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారతకు చదువు ముఖ్యమన్నారు. విద్యా, ఉపాధి రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం మరింత పెరగాలన్నారు. మహిళలు అన్ని రంగాలలో పురోగమించడమే అసలైన అభివృద్ధి అన్నారు. అనంతరం ఆటలలో గెలుపొందిన మహిళా సిబ్బందిని అభినందించి శాలువా, మెమోంటోలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు సుభాష్‌చంద్రబోస్, మధు, పురుషోత్తంరెడ్డి, విద్యాసాగర్, విష్ణుప్రసాద్, యాదమ్మ, దుర్గ, రుక్కమ్మ, సువర్ణ, హెడ్ కానిస్టేబుళ్లు స్వాతి, భాగ్య, కానిస్టేబుళ్లు, భరోసా, స్నేహిత మహిళా సపోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

కొమురవెల్లి తహసీల్దార్‌గా దివ్య

కొమురవెల్లి, మార్చి 12, ప్రభాతవార్త : కొమురవెల్లికి నూతన తహసీల్దార్‌గా దివ్య బదిలీపై వచ్చారు. బుధవారం ఆమె తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ రెవెన్యూకు సంబంధించి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. రెవెన్యూ సమస్యలు ఉంటే నేరుగా వచ్చి విన్నవించి పరిష్కరించుకోవాలన్నారు.

సొసైటీలో అవినీతి జరగలేదు..విచారణకు సిద్ధం

సొసైటీ చైర్మన్ యశ్వంత్ రెడ్డి

మాట్లాడుతున్న యశ్వంత్‌రెడ్డి

టేక్మాల్ మార్చి 12, ప్రభాతవార్త: టేక్మాల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎలాంటి అవినీతి జరగలేదని, ఎలాంటి విచారణకైనా సిద్ధంగా ఉన్నానని చైర్మన్ యశ్వంత్‌రెడ్డ

మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రధాన ధ్యేయం

- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి

కోలన్ హన్మంత్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

నిజాంపేట్, మార్చి 12, ప్రభాతవార్త

మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రధాన ధ్యేయమని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ పరిధిలోని 4వ డివిజన్ వాసులు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డిని కలిసి డివిజన్ లో నెలకొని ఉన్న మౌలిక సదుపాయాల సమస్యపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ వారి ఇబ్బందుల గురించి పై అధికారులతో మాట్లాడి అతి త్వరలో చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ అధ్యక్షులు సురేందర్ కుమార్, 1వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజి రెడ్డి, 126 డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పద్మరావు, ప్రశాంత్ రెడ్డి, షఫీ, శివ కుమార్, మల్లేష్, మొహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలుగా బానుక నర్మద ప్రమాణస్వీకారం

ఊరేగింపుగా కంటోన్మెంట్ బోర్డుకు వస్తున్న ఎంపీ ఈటల రాజేందర్, బోర్డు సభ్యురాలు బానుకా నర్మద తదితరులు

కంటోన్మెంట్, మార్చి 12 ప్రభాతవార్తః

కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలుగా బుధవారం పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఓపెన్ టాప్ జీపుపై ఎంపీ ఈటల రాజేందర్ నామినేటెడ్ మెంబర్ భానుక నర్మదా మల్లికార్జున్ మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ వంశ తిలక్ అధికార ప్రతినిధి బిఎన్ శ్రీనివాస్ నాయకులు భానుక మల్లికార్జున్ బాణాల శ్రీనివాస్ రెడ్డిలతోపాటు నియోజకవర్గంలోని 8 వార్డుల అధ్యక్ష కార్యదర్శులు మోండ డివిజన్‌లకు చెందిన బిజెపి అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు అభిమానులు భారీ ఊరేగింపుతో కంటోన్మెంట్ బోర్డ్‌కు తరలివచ్చి నామినేట్ మెంబర్ భానుక నర్మదా మల్లికార్జున్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా నర్మద మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డ్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి బోర్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు.

ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

కంటోన్మెంట్, మార్చి 12 ప్రభాతవార్తః

మోండా డివిజన్ బండిమెట్‌లో గల షిరిడీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవ పూజలలో మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్. పాల్గొన్నారు. ఆలయం నిర్మించి 5 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలకు తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. పూజల అనంతరం ఆలయ నిర్వహకులు తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను సన్మానించారు. ఈ పూజా కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు నాగులు, మహేందర్, ఆలయ కమిటీ సభ్యులు వెంకట్ రావు, నంద గోపాల్, శంకర్, జనార్దన్, హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

-పాల్గొన్న ఎమ్మెల్యే, ఎసిపి

పూజా కార్యక్రమంలో పాల్గొన్న తలసాని శ్రీనివాస్ యాదవ్, ఏసీపీ జయపాల్‌రెడ్డి, సీఐ అనుదీప్ తదితరులు

సికింద్రాబాద్, మార్చి 12 ప్రభాతవార్తః

పద్మారావునగర్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక పూజలలో మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. మంగళవారం ఆలయంలో చోరీ జరిగిన నేపథ్యంలో బుధవారం వేద పండితుల సూచనల మేరకు శాస్త్రోక్తంగా ఆలయ సంప్రోక్షణ, అమ్మవారికి అభిషేకం, పంచ హారతులు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజలలో తలసాని శ్రీనివాస్ యాదవ్ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఈ పూజలలో చిలకలగూడ డివిజన్ ఏసీపీ జైపాల్ రెడ్డి, చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ అనుదీప్, డీఐ రమేష్ గౌడ్, పద్మావునగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, రాజు, ఆలయ నిర్వహకులు సాయిరాం చారి, హరి చారి, నాయకులు ఏసూరి మహేష్, ప్రేమ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, రమణ, మహేందర్ గౌడ్, కుమార్ యాదవ్, ముక్కా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముఠాపద్మను పరామర్శించిన కార్పొరేటర్

చిక్కడపల్లి, మార్చి 12 ప్రభాతవార్త: ఇటీవల అనారోగ్యం నుండి కోలుకొని తమ స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న మాజీ కార్పొరేటర్ ముఠాపద్మానరేశ్‌ను గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ బుధవారం పరామర్శించారు. సందర్భంగా ఆమె ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి ప్రజలకు సేవలందించాలని కోరారు. కార్పొరేటర్ వెంట బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, జి.అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

మాజీ కార్పొరేటర్ ముఠాపద్మానరేశ్‌ను పరామర్శిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్

మత అహంకార శక్తుల తాట తీస్తాం: ఈటెల రాజేందర్

కుత్బుల్లాపూర్, మార్చి 12 ప్రభాతవార్త

మత సామరస్యంపేరిట హిందూ దేవాలయాలపై దాడులకు పాల్పడుతున్న సంఘ వ్యతిరేక శక్తుల భరతం పట్టడంతోపాటు ధర్మపరిరక్షణ కోసం త్యాగాలకు వెనుకాడబోమని మల్కాజ్‌గిరి లోక్‌సభ సభ్యులు ఈటెల రాజేందర్ హెచ్చరించారు. జీడిమెట్ల గాంధీనగర్‌లో శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంపై దాడీ,చోరీ సంఘటనకు స్పందించిన ఈటెల మంగళవారంరాత్రి సందర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా హిందూధర్మసంఘాలు, భారతీయ జనతాపార్టీ కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ దొంగలు, సైకోలు, షాడిస్టుల పేరుతో మతోన్మాదులు హిందూ దేవాలయాలపై ఉద్దేశపూర్వక దాడులు నిర్వహిస్తున్నారని దీనిపై ప్రభుత్వం, పోలీసులు వెంటనే చర్యలు తీసుకుని అరికట్టాలని డిమాండ్‌చేశారు. అలా చేపట్టకపోతే సంపూర్ణబాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని హెచ్చరించారు. ముత్యాలమ్మ దేవాలయంపై దాడులను సనాతన ధర్మంపై జరుగుతున్న దాడులుగా భావిస్తూ వెంటనే నియంత్రించాలని అన్నారు. హిందూ దేవాలయలపై దాడుగుజరుగుతుండగా హిందువునే కొడుతున్నారని దీనినితీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో దాడికి పాల్పడిన హామీద్, ఖాజాలు చేసిన మత పరమైన దాడులను ఎంతమాత్రం సహించబోమని హెచ్చరించారు. హిందువుల మనోభావాలకు,ధర్మానికి, సహనానికి, ఓపికకు సంబందించిన విషయంగా గుర్తించి ప్రభుత్వం తగుచర్యలు చేపట్టాలని సూచించారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేవిధంగా దాడులు ఉన్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ధర్మంపై దాడులను నిరోధించేందుకు యావత్ హిందూ సమాజం ఒక్కటైతే దుర్మార్గుల కట్టడి ఎంతోదూరంలోలేదని హెచ్చరించారు. దేవాలయపై దాడులు పోలీసులకు సంబందంలేదని దానిని నిలువరించేందుకు మాత్రమే ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈటెల రాజేందర్ సూచించారు. కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ ఒబిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి నందనం దివాకర్, మేడ్చెల్ మల్కాజ్‌గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ జె.కె.శేఖర్‌యాదవ్, గరిశె శేఖర్ ముదిరాజ్, రంగా శ్రీనివాస్‌గౌడ్, చింతల్ డివిజన్ కొట్టే రాజా సదానంద్‌లతోపాటు భారీఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని హిందూసమాజ నినాదాలు చేసారు.

బుధల అమర్ బాబుకి గౌరవ డాక్టరేట్..



కొలన్ హన్మంత్ రెడ్డిని కలిసిన బుధల అమర్ బాబు

నిజాంపేట్, మార్చి 12, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ రంగారెడ్డి నగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుధల అమర్ బాబుకి గౌరవ డాక్టరేట్‌తో పాటు డా.బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డుతో సత్కరించిన సందర్భంగా బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం హన్మంత్‌రెడ్డి అమర్ బాబును శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియాజేసారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా దళిత సంఘం అధ్యక్షులు డాక్టర్ అవిజె జేమ్స్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ జంగిర్ హుస్సేన్, అంజన్న, ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

బిజెపిని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి : భరత్ గౌడ్

అడ్డగుట్ట బిజెపి కార్యకర్తల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్, కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, డివిన్ అధ్యక్షురాలు గాజుల సౌందర్య తదితరులు

అడ్డగుట్ట,మార్చి 12 ప్రభాతవార్త: అడ్డగుట్ట డివిజన్‌లో బిజెపిని మరింత పటిష్టం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలని సికింద్రాబాద్ మహాంకాలి జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం అడ్డగుట్టలో నిర్వహించిన బిజెపి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేంద్రంలో బిజెపి చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ పార్టీని బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షురాలు, గాజుల సౌందర్య, నాయకులు జి.హంసరాజ్, శ్యామ్ సుందర్, వీరేశం, సాయన్న, గెల్లు ఉదయ్ యాదవ్, శివాజీ, రాజేశ్, లక్ష్మణ్, వెంకట్ స్వామి, బాబు, శ్రీధర్, చింటూ, రాములమ్మ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్

మహిళలకు బహుమతులు ప్రధానం చేస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్,మార్చి 12 ప్రభాతవార్త: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్. శ్రీగణేష్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ మహిళలకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. విజేతలకు మరింత ప్రోత్సహించేందుకు ఎమ్మెల్యే తన సొంత నిధులతో బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, సీనియర్ కాంగ్రెస్ నేతలు చిర్రబోయిన సంతోష్ యాదవ్, రంగ రవిందర్ గుప్త, బల్వంత్ రెడ్డి, నాగినేని నసరిత, చిర్రబోయిన వైష్ణవి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చారిత్రక చిత్ర వైభవం పుస్తకం చరిత్రలో నిలిచిపోతుంది ప్రముఖ సినీనటి ప్రభ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖ సినీనటి ప్రభ

ముషీరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త: రచయిత వైట్ల కిషోర్ కుమార్ రచించిన చారిత్రక చిత్ర వైభవం పుస్తకం చరిత్రలో నిలిచిపోతుందని ప్రముఖ సినీ నటి ప్రభ అన్నారు. రవీంద్రభారతి లో జరిగిన చారిత్రక చిత్ర వైభవం పుస్తకావిష్కరణ కార్యక్రమంకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిషోర్ కుమార్ చారిత్రక చిత్రాల లోని సన్నివేశాలను పుస్తక రూపంలో ఎంతో అద్భుతంగా తీసుకువచ్చారని కొనియాడారు. అనంతరం సినీ విజ్ఞాన విశారథ ఎస్.వి.రామారావు, మాణికేశ్వరి దంపతులకు ఈ పుస్తకాన్ని అంకితమిచ్చారు. సాంస్కృతిక బంధు డాక్టర్ ఆక్కినేని నాగేశ్వరరావు నాటక కళాపరిషత్ అధ్యక్షులు సారిపల్లి కొండలరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు, ప్రముఖ సినీ రచయిత బుర్రా సాయిమాధవ్, సినీ నటులు సుబ్బరాయశర్మ, యువకళా వాహిని అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలను ఆదుకోవలసిన బాధ్యత మనందరిపై ఉంది

బాలింతలకు మిల్క్ బ్రెడ్లు పంపిణీ చేస్తున్న అక్షిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సన్నీ రాపాక

చార్మినార్,మార్చి 12 ప్రభాతవార్త :

పేద ప్రజలను ఆదుకోవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అక్షిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సన్నీ రాపాక అన్నారు. పాతబస్తీ పెట్లాబూర్జు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలోని బాలింతలకు అక్షిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిల్క్ బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షిత ఫౌండేషన్ ద్వారా పలు కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. బీద ప్రజలను ఆదుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెట్లాబూర్జు ఆసుపత్రి హెల్త్ సూపర్ వైజర్ డి.వినోదా భాయి,సునీల్ కుమార్,రాజేష్,తానాజీ,వాసవి,లత,అనూష పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న నలుగురు యువకులు అరెస్ట్

గంజాయి విక్రయిస్తున్న నలుగురు యువకులు అరెస్ట్ చిత్రం

మైలార్‌దేవ్‌పల్లి,మార్చి 12 ప్రభాతవార్త :

మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీగూడ ఆర్‌జికె ప్రాంతంలో గుట్టు చప్పుడు కాకుండ గంజాయి విక్రయిస్తున్న నలుగురు యువకులను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు.వారి వద్ద నుంచి 300 గ్రాముల గంజాయితో పాటు రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం... బండ్లగూడకు చెందిన సయ్యద్ అర్షాద్ (25), లక్ష్మీగూడ చెందిన మహ్మద్ ఖాజా సోహైల్ (25), రాంనగర్‌కు చెందిన మహ్మద్ సల్మాన్ (19).మహ్మద్ అమీర్ (19)లు కలిసి గుట్టు చప్పుడు కాకుండ లక్ష్మీగూడ ఆర్‌జికె ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని నలుగురు యువకులను అరెస్ట్ చేశారు.వారి వద్ద నుంచి 300 గ్రాముల గంజాయితో పాటు రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికై ఎన్‌సీడీ స్క్రీనింగ్ డ్రైవ్

-ముషీరాబాద్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌రెడ్డి

ఎన్‌సీడీ స్క్రీనింగ్ డ్రైవ్‌ను పర్యవేక్షిస్తున్న డాక్టర్ మనోజ్‌రెడ్డి

ముషీరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త: ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఎన్‌సీడీ స్క్రీనింగ్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ముషీరాబాద్, భోలక్‌పూర్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ముషీరాబాద్ యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ స్క్రీనింగ్ డ్రైవ్‌ను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోజ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక మరణాలకు కారణం గుండె జబ్బులు, స్ట్రోక్, క్యాన్సర్, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు మరియు మధుమేహం వంటి నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్‌సీడీ) అని తెలిపారు. ఈ ఎన్‌సీడీలకు ఆధారం పొగాకు, హానికరమైన మద్యం వాడకం, అనారోగ్యకరమైన ఆహారం, తగినంత శారీరక శ్రమ లేకపోవటం, అధిక బరువు, ఉబకాయం, బీపీ, మధుమేహం, కొలెస్ట్రాల్ అన్నారు. ఈ వ్యాధులను అధిగమించాలంటే వీటిపై అవగాహన ఉండాలని, ఈ వ్యాధులు అంటు వ్యాధులు కావని, వీటిని జీవన శైలి జబ్బులు అని అంటారని, ఆధునిక ప్రపంచం మోసుకొచ్చిన మార్పులే ఈ జబ్బులకు మూలమని అన్నారు. 30 ఏళ్ల వయసు వారిలో కూడా నేడు రక్తపోటు, మధుమేహం వంటి జబ్బులు సర్వసాధారణం అయ్యాయని, అందుకే 30 ఏళ్లు పైబడిన వారందరికీ ఎన్‌సీడీ స్క్రీనింగ్ డ్రైవ్ ద్వారా పరీక్షలు నిర్వహించటం జరగుతోందని తెలిపారు. ఆశాలు, ఏఎన్ఎమ్‌లు ఇంటింటికీ తిరిగి ఎన్‌సీడీ పరీక్షలు నిర్వహిస్తున్నారని, ప్రజలకు కూడా వీటిపై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మలత, ఆశాలు లక్ష్మి, కృష్ణవేణి పాల్గొన్నారు.

థాయ్ లాండ్ విద్యాసంస్థలో విజెఐఎం పరస్పర సహకార ఒప్పందం..

నిజాంపేట్, మార్చి 12, ప్రభాతవార్త

థాయిలాండ్ దేశానికి చెందిన విద్యాసంస్థ ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ పరస్పర సహకార ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా ఇరు కళాశాలలకు చెందిన విద్యార్థులకు నూతన ఆవిష్కరణలు, బోధనాపద్ధతులను తెలుసుకునే అవకాశముందని కళాశాల వర్గాలు తెలిపాయి. డైరెక్టర్ విజేఐఎం డా. భరత్ భూషణ్సింగ్, డా.రవినాథ్, ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సభ్యులు డా. నితిన్ కె. త్రిపాఠి, ఎం.రణధీర్‌రెడ్డి మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. అనంతరం లెటర్ ఆఫ్ అగ్రిమెంట్స్ పై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా భరత్ భూషణ్ సింగ్ మాట్లాడుతూ ఈ అవకాశం ద్వారా విద్యార్థులు కొత్త విషయాలు తెలుసుకొని తమలోని ప్రతిభను మెరుగుపచుకునే అవకాశముందని తెలిపారు. ప్రపంచ దేశాలకు చెందిన విద్యావేత్తలు, వ్యాపారవేత్తలను కలవడం, అక్కడ అభివృద్ధి పథకాలు, వాటి నిర్వహణపై అధ్యయనం చేసే అవకాశముందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అధ్యాపకులు, విద్యార్థులు రెండు దేశాలకు చెందిన విద్యాబోధన మరెన్నో విషయాలు తెలుసుకునే అవకాశం ఉందన్నారు.

ఒప్పందం కుదుర్చుకున్న ఇరు కళాశాలలు

ఈ ప్రోగ్రాం విద్యార్థుల అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. రెండు వారాల పాటు నిర్వహించిన ఈ ప్రోగ్రాంలో బిజెఐఎంకు చెందిన 238 మంది విద్యార్థులు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ లుగా కళాశాల అధ్యాపకులు డా.రవినాథ్, డా. నిహారిక, డా. హరిప్రియ, డా.పద్మజ, డా. అమర్నాథ్ రెడ్డి, డా.శ్రీనివాసరావులు వ్యవహరించారు. విజెఐఎంకి చెందిన డా. రాకేష్ పాత్ర తెలుపుతూ ఇటువంటి ప్రోగ్రాంలు విద్యార్థులకు అంతర్జాతీయ విద్యాభోధనా పద్ధతులు తెలుసుకునే అవకాశముందని అన్నారు.

నీరాకేఫ్‌ను కల్లుగీత ఫెడరేషన్‌కి బదిలీ చేయటం హర్షనీయం

-కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఛైర్మన్ బాలగోని బాలరాజుగౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఛైర్మన్ బాలగోని బాలరాజుగౌడ్

ముషీరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త: టూరిజం శాఖ పరిధిలో ఉన్న నీరాకేఫ్‌ను బీసీ సంక్షేమ శాఖలోని కల్లుగీత ఫెడరేషన్‌కు బదిలీ చేయడం హర్షనీయమని తెలంగాణ గౌడ కల్లుగీత ఫెడరేషన్‌కు బదిలీ చేయడం హర్షనీయమని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఛైర్మన్ బాలగోని బాలరాజుగౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ ఛైర్మన్ ఎలికట్టె విజయకుమార్‌గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు ఎం.వి.రమణలు అన్నారు. బుధవారం సాయంత్రం చిక్కడపల్లిలోని సమన్వయ కమిటీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నీరాకేఫ్ పూర్తి ఆస్థులను టూరిజం శాఖ నుండి కల్లుగీత కార్పోరేషన్‌కు బదలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌ల చొరవతో టూరిజం శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావుతో పలుమార్లు జరిపిన చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకోవటం అభినందనీయమని అన్నారు. నీరాకేఫ్ భవనం, దాని పరిధిలో ఉన్న ఆస్తులను కల్లుగీత ఫెడరేషన్‌కు బదిలీచేస్తూ ఐదు శాఖల మంత్రులు ఒప్పందంపై సంతకాలు చేయడం కూడా జరిగిందని తెలిపారు. కల్లుగీక కార్మికులకు అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, బొమ్మ మహేష్ కుమార్‌లకు వారు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబాల నారాయణగౌడ్, గడ్డమీది విజయ్ కుమార్‌గౌడ్, బాలగోని వెంకటేష్‌గౌడ్, పోతగాని అయిలన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్‌లు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయి

బోరబండ సైట్ 1లో రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు సహరేణి ఏర్పాటు చేసిన కార్పోరేటర్ బాబా ఫసియుద్దీన్.

యూసుఫ్‌గూడ, మార్చి 12, ప్రభాతవార్త

బోరబండ ఎన్ఆర్ఆర్‌పురం సైట్ 1లోని ముస్లిం సోదరులకు రంజాన్ మాసం సందర్భంగా గ్రేటర్ మాజీ ఉపమేయర్, బోరబండ కార్పోరేటర్ బాబాఫసియుద్దీన్ ఆధ్వర్యంలో బుధవారం సహరేణి ఏర్పాటు చేశారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలను పురస్కరించుకుని వారికి మనతో అయినంత వరకు సేవ చేయాలన్నా తలంపుతో రంజాన్ రోజు ప్రారంభం నుండి చివరి రోజు వరకు గత 10 సంవత్సరాలుగా ప్రతి రోజు ముస్లిం సోదరులకు సహరి భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందని బోరబండ కార్పోరేటర్ బాబా ఫసియుద్దీన్ పేర్కొన్నారు.ఉపవాస దీక్ష 11వ రోజు సందర్భంగా బుధవారం తెల్లవారు జామున ముస్లిం సోదరులతో కలిసి బాబా ఫసియుద్దీన్ సహేరి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా నిర్వహిస్తున్న సహరి కార్యక్రమంలో కులమతాలకు అతీతంగా హిందు ముస్లింలు కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. హిందు సోదరులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ముస్లిం సోదరులకు ప్రేమ ఆప్యాయలతో భోజనాలు వడ్డిస్తారని ఇది మతసామర్యానికి ప్రతీకలుగా నిలుస్తుందని పేర్కొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం,గోధుమలు సీజ్

అత్తాపూర్ మార్చి 12,ప్రభాతవార్త : అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం, గోధుమలను సీజ్ చేసిన ఘటన అత్తాపూర్ పోలీసులు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఇన్స్పెక్టర్ నాగ

మాట్లాడుతున్న రాకేష్

విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి

హుస్నాబాద్ టౌన్, మార్చి 12, ప్రభాతవార్త : బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలని ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంసాని రాకేష్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో సంఘం పట్టణ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో విద్యారంగానికి నిధులు కేటాయించకుండా వ్యవస్థను చిన్నాభిన్నం చేయడాన్ని గుర్తించిన ప్రజలు ప్రభుత్వాన్ని గద్దెదించారని అన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి నిధులు కేటాయించకుండా విద్యా వ్యవస్థను నాశనం చేస్తుందని నేడు విడుదలచేసే బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు మంజూరు చేయాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎబివిపి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రాజేష్, రాజు, రాహుల్, చరణ్, అంజి, సంతోష్, సిద్దు తదితరులు ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్

హుస్నాబాద్ రూరల్, మార్చి 12, ప్రభాతవార్త : ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలోని 1,3,17వ వార్డులలో ప్రజలకు బసీల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తడిపొడి చెత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు ఇళ్లలోనే తడి పొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలన్నారు. వేరు చేయని చెత్తను మున్సిపల్ సిబ్బంది తీసుకోరని, అలాగని చెత్తను రోడ్లపై, మురుగు కాలువలో పడవేస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అవసరమైతే ప్రజలు చెత్తను వేరుచేసి ఇంట్లోనే కంపోస్టు ఎరువుగా తయారు చేసుకుని చెట్లకు ఎరువులుగా వాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, పర్యావరణ అధికారి రవికుమార్, బసిల్ ఫౌండేషన్ అధినేత ఉదయ్ ఉన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ప్రముఖ మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

సిద్దిపేట అర్బన్, మార్చి 12,ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం సిద్దిపేటలో వాసవీ క్లబ్, వనిత, వాసవీ యూత్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే ముందస్తుగా హోలీ పండుగ వేడుకలను రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో సేవచేస్తున్న మహిళలు జిల్లా న్యాయమూర్తి రమాదేవి, డాక్టర్ అలేఖ్య, డాక్టర్ సువాసిని, ఆధ్యాపకులు రమాదేవిలను శాలువాతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో ఆయాక్లబ్‌ల ప్రతినిధులు గంప శ్రీనివాస్, గంప కృష్ణమూర్తి, పుల్లూరి శివకుమార్, మాంకాల నవీన్ కుమార్, పుల్లూరి శశాంక్, తోడుపునూరి కృష్ణవేణి, సోమ వనజ, శ్రీనివాస్, రవి, రాజేంద్ర ప్రసాద్, శివకుమార్, మర్యాల వాణి, పుల్లూరి సుష్మ, మాధవి పాల్గొన్నారు.

ఆదర్శ మహిళా అవార్డుగ్రహీత జయమ్మకు సన్మానం

కొన్నె జయమ్మను సన్మానిస్తున్న మేకల కనకయ్య

మర్కుక్, మార్చి 12 (ప్రభాతవార్త): రాష్ట్ర ఆదర్శ మహిళా అవార్డు గ్రహీత, మాజీ ఎంపిటిసి, జగదేవ్‌పూర్ మండల ముదిరాజ్ సంఘం మహిళా అధ్యక్షురాలు కొన్నె జయమ్మను బుధవారం బిఆర్ఎస్ బిసిసెల్ మర్కుక్ మండల అధ్యక్షుడు, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేకల కనకయ్యముదిరాజ్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ కమ్యూనిటీకి చెందిన జయమ్మకు రాష్ట్ర ఆదర్శ మహిళా అవార్డు రావడం సంతోషదాయకమని అన్నారు. ఆయనతోపాటు జగదేవ్‌పూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాగుల రాజు, మండల ఉపాధ్యక్షుడు రొయ్యల కరుణాకర్, మండల యూత్ ప్రధానకార్యదర్శి తీగుళ్ల బాలకిషన్, నాయకులు ప్రభాకర్, వెంకటేష్ ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి

-మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

ములుగు, మార్చి 12 (ప్రభాతవార్త): గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని అచ్చాయిపల్లి, దాసర్లపల్లి గ్రామాలలో రూ.10 లక్షల నిధులతో నిర్మించనున్న సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. అలాగే బహిలంపూర్ గ్రామానికి చెందిన మనీపవన్‌రెడ్డికి సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో పేద ప్రజలను పట్టించుకున్న నాధుడే లేడన్నారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్లు ఇస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తమ్మలి శ్రీనివాస్, బూరం గణేష్‌యాదవ్, ప్రభాకర్‌గుప్త, మల్లేష్ యాదవ్, ఏకాంబర్‌రెడ్డి, కరుణాకర్‌గౌడ్, రమేష్‌యాదవ్ పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న తూంకుంట నర్సారెడ్డి

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి హరికృష్ణ

సిద్దిపేట అర్బన్, మార్చి 12, ప్రభాతవార్త : సిద్దిపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనలను దశల వారిగా చేపట్టి పూర్తి చేస్తానని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని బూర్గుపల్లిలో బుధవారం రాఘవేంద్ర కాలనీలో ఎంజిఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా రూ.20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎస్‌డిఎఫ్ ద్వారా రూ.3 లక్షలతో బోర్‌కి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 యేండ్లుగా మామ, అల్లుళ్లు నియోజకవర్గంలో అభివృద్ధి పేరిట దోచుకున్నారు తప్ప ఒరగబెట్టిందేమిలేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లను పెంచిపోషించిందన్నారు. కాంగ్రెస్ సర్కారు గ్రామాల అభివృద్ధియే ముందుకు సాగుతుందన్నారు. కాంగ్రెస్ సర్కారు చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరూ అండగా నిలువాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బొమ్మల యాదగిరి, కలీం, షాబుద్దీన్, ముద్దం లక్ష్మీ, మంద పాండు, కేదరి సదాశివరెడ్డి, రేణుకా, నర్సింలు, బోదాసు యాదగిరి, సందీప్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న హరికృష్ణ

బసవేశ్వర మందిరంలో రేణుకాచార్యుల జయంతిని జరుపుకుంటున్న భక్తులు

ఘనంగా జగద్గురు రేణుకా చార్యుల జయంతి వేడుకలు

సదాశివపేట, మార్చి 12, ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీమహాత్మ విశ్వగురు బసవేశ్వర ఆలయంలో జగద్గురు శ్రీ రేణుక చార్యుల జయంతి వేడుకలను వీరశైవ లింగాయత్ సమాజ్ ఎడ్లబజార్ ప్రధానకార్యదర్శి సింధూరికేరి వినోద్, కోశాధికారి అరాధి రాచన్నల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా బుధవారం జరుపుకున్నారు. జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన జగద్గురు శ్రీరేణుక చార్యుల చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వమించారు. కార్యక్రమంలో కార్యనిర్వాహఖ అధ్యక్షులు అనిమిశెట్టి జయప్రకాశ్, జిల్లా ఉపాధ్యక్షులు వీరు మహేందర్, రవికుమార్, సురేష్, విశ్వనాథ్, నాగు, వైద్యనాథ్, ప్రవీణ్‌కుమార్, శేఖర్, అంజప్ప, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అంజిరెడ్డిని సన్మానించిన బిజెపి నేతలు

పుల్‌కల్, మార్చి 12, ప్రభాతవార్త: పట్టభద్రులు ఎమ్మెల్సీగా విజయం సాధించిన చిన్నమైల్ అంజిరెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డితో కలసి మొదటిమారు మండలానికి చేరుకోవడంతో బిజెపి నాయకులు అంజిరెడ్డి దంపతులను ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సత్కరించి మిఠాయిలతో నోటిని తీపి చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంనతరావు కులకర్ణి, జిల్లా ఉపాధ్యఓఉలు ఏ వెంకనరసింహారెడ్డి, మండల నాయకులు నవీన్‌కుమార్, జయరాంరెడ్డి తదితరులు ఉన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

గజ్వేల్, మార్చి 12 (ప్రభాతవార్త): ప్రభుత్వ వైద్యంపై సర్కార్ ప్రత్యేక దృష్టి సారిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన నివాసంలో పలువురు లబ్ధిదారులకు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ పెంపుతో పేదలనుండి సంతోషం వ్యక్తం అవుతుందని, సిఎంఆర్ఎఫ్‌తో పేదలు కార్పొరేట్ వైద్యం పొందేందుకు వీలు కలుగుతుందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయడంతోపాటు రోగులకు మౌలిక వసతుల కల్పనపై మంత్రి దామోదర రాజ నర్సింహ దృష్టి సారించారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, సుకేందర్‌రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు కరుణాకర్‌రెడ్డి, గుంటుకు శ్రీనివాస్, జంగం రమేష్‌గౌడ్, మైనార్టీ నాయకులు అజ్గర్, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, జగ్గయ్యగారి శేఖర్, దప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు పరీక్షా సామాగ్రీ అందజేత

చిన్నశంకరంపేట, మార్చి 12,ప్రభాతవార్త: విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని బిఆర్ఎస్ నాయకుడు స్వామి అన్నారు. బుధవారం చందంపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివకుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆకులపల్ల దుర్గయ్య సేవలు అభినందనీయం

పాపన్నపేట, మార్చి 12, ప్రభాతవార్త: విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసిన ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు ఆకులపల్లి దుర్గయ్య సేవలు అభినందనీయమని ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయులు కొనియాడారు. పాపన్నపేటలోని మంజీర గార్డెన్స్‌లో టేక్మాల్ పిఆర్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం కుసంగి ఎంపిపిఎ ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు ఆకులపల్లి దుర్గయ్య పదవీ విరమణ పొందిన సందర్భంగా అభినంద సభను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిఆర్‌టియు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్, మెదక్ ఎంఈఓ నీలకంఠం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అమరేందర్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, అశోక, మెదక్ పిఆర్‌టియు అధ్యక్షులు సుంకరి క్రిష్ణ, ప్రధానకార్యదర్శి సామ్య నాయక్, మాజీ అధ్యక్షులు టి రాందాస్, సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంఈఓ వీర్‌సంగప్ప, హవేలి ఘనపూర్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఎస్ సత్యనారాయణ, మాజీ డిప్యూటీ డిఈఓ సుధాకర్, టేక్మాల్ మండల నాయకులు సుబేదార్ మాన్ కిషన్, నిమ్మ రమేష్, ముక్తార్, మండల పిఆర్‌టియు అధ్యక్షులు ఎండి అమీరోద్దిన్, శంకర్‌రావు హాజరై దుర్గయ్యను సన్మానించి అందించిన సేవలను కొనియాడారు.

ఆకులపల్లి దుర్గయ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు

అమ్మవార్లకు పూజలు చేసిన వాల్దాస్ మల్లేష్‌గౌడ్, నాయకులు

భక్తిశ్రద్ధలతో దేవతల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

నర్సాపూర్, మార్చి 12. ప్రభాతవార్త : మండలపరిధిలోని చిన్నచింతకుంట గ్రామంలో శ్రీరేణుక ఎల్లమ్మ, దుర్గామాత విగ్రహాల ప్రతిష్టా మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో నియమనిష్టలతో జరిగాయి. మాజీ సర్పంచ్ సురేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రతిష్ట మహోత్సవాలు జరగగా బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రేణుక ఎల్లమ్మ, దుర్గామాతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వాల్దాస్ మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ఇలాంటి ఆలయాలను నిర్మించి దేవతల విగ్రహాలను ప్రతిష్టించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా వాల్దాస్ మల్లేష్‌గౌడ్‌తోపాటు బిజెపి నాయకులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బాదె బాలరాజు, ఓబీసీ మోర్చ జిల్లా ఉపా అధ్యక్షులు గుండం శంకర్, నర్సాపూర్ పట్టణ ఉపాధ్యక్షులు సంగసాని రాజు, దళిత మోర్చ జిల్లా ఉపా అధ్యక్షులు శబ్దార్దిగిరి, నర్సాపూర్ మండల అధ్యక్షులు నీలి నగేష్, శివంపేట్ మండల ప్రధాన కార్యదర్శి సాధుల అశోక్, నర్సాపూర్ మండల ప్రధానకార్యదర్శి నగేష్‌గౌడ్, శ్రీకాంత్‌చారి, నర్సాపూర్ పట్టణ సీనియర్ నాయకులు సదానంద్ పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

సదాశివపేట, మార్చి 12, ప్రభాతవార్త: రాష్ట్ర మున్సిపల్ ఎంప్లాయిస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు గొర్లిళ్ల ప్రభాకర్ కుమార్తె వివాహ వేడుకలకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్, పట్టణ కార్యదర్శి వీరేశం తదితరులు పాల్గొన్నారు.

ఎపి మాజీ సిఎం జగన్‌కు వివాహపత్రిక అందజేత

వైఎస్ జగన్ కు వివాహ పత్రికను అందిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

పటాన్‌చెరు, మార్చి 12,ప్రభాతవార్త: సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి కుమారుడు సంతోష్‌రెడ్డి వివాహం సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి వివాహ పత్రికను పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అందజేశారు. విజయవాడ తాడేపల్లిలో గల ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వివాహ ఆహ్వానాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, గూడెం సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు హర్షణీయం

చిన్నశంకరంపేట,మార్చి 12,ప్రభాతవార్త: యంగ్ ఇండియా ఇంటిగ్రెటేడ్ స్కూల్స్ నిర్మాణం హర్షనీయం అని కాంగ్రెస్ నాయకులు మోహన్ నాయక్, రాజ్‌కుమార్‌గౌడ్, ఉదయ్ కుమార్‌లు అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 200 కోట్లతో 25 ఏకరాలలో రామాయంపేటలో నిర్మించాలని తిసుకున్న నిర్ణయం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ స్కూల్స్ నిర్మాణానికి ఒకటేరోజు 11వేల కోట్ల రుపాయలు విడుదల చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు నిదర్శనమన్నారు. మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు పాలనలో మెదక్‌లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని మెదక్‌లో అంతర్జాతీయ స్కూల్స్‌కు నిధులు తేవడం మంచి పరిణామమన్నారు. ఇందుకు కృషి చేసిన మెదక్ ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజల దాహర్తికి చలివేంద్రం ఎంతో ఉపయోగం

చిన్నశంకరంపేట, మార్చి 12,ప్రభాతవార్త: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఎన్ఆర్ఐ చంద్రశేఖర్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తహసీల్దార్ మన్నన్ బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన కూడలిలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ లక్ష్మణ్, రాజేశ్వర్, నరేష్‌గౌడ్, శ్రీమన్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

బిజెపి బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్

గజ్వేల్, మార్చి 12 (ప్రభాతవార్త): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన గజ్వేల్ నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రపంచ దేశాలకు విశ్వగురువుగా పేరొందిన నరేంద్రమోడి దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సారధ్యంలో రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి జెండా ఎగరడం ఖాయమన్నారు. పేదల సంక్షేమం కోసమే నరేంద్రమోడి పనిచేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెడలువంచి సంక్షేమ పథకాలు పేదలకు అందేలా చేస్తామన్నారు. గత బిఆర్ఎస్‌పాలనలో మల్లన్నసాగర్ ముంపు గ్రామాల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే బాటలో పాలన కొనసాగిస్తూ వారి సమస్యలను పట్టించుకోవడంలేదన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షునిగా తనపై నమ్మకంతో నియమించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, మెదక్ ఎంపి రఘునందన్‌రావులకు రుణపడివుంటానన్నారు. బిజెపి బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త నడుం బిగించి పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షునిగా బైరి శంకర్ మొదటిసారిగా గజ్వేల్‌కు వచ్చిన సందర్భంగా నాయకులు నాగు ముదిరాజ్, మనోహర్‌యాదవ్‌లు గజమాలవేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జమిలి ఎన్నికల జిల్లా కన్వీనర్ నలగామ శ్రీనివాస్, కో-కన్వీనర్ వెంకటేష్, బిజెపి రాష్ట్ర నాయకులు జశ్వంత్‌రెడ్డి, పేర్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్, ఉప్పల మధుసూదన్, మండల అధ్యక్షుడు అశోక్‌గౌడ్, నాయకులు బండారు మహేష్, పెండ్యాల శ్రీని వాస్, రేగొండ, బారు అరవింద్, మహిళా మోర్చా నాయకులు సుమతి, వినోద, భాగ్యలక్ష్మి, మమత పాల్గొన్నారు.


బిజెపి జిల్లా అధ్యక్షున్ని గజమాలతో సన్మానిస్తున్న మనోహర్‌యాదవ్, నాగు ముదిరాజ్ తదితరులు

గిరిజనులకు అన్యాయం చేస్తే ఊరుకోం

గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమాసాహెబ్

హుస్నాబాద్ రూరల్, మార్చి 12, ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు అన్యాయం చేయాలని చూస్తే చూస్తూ ఊరుకోమని గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమాసాహెబ్ హెచ్చరించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో వాల్మీకి బోయలను ఎస్‌టి జాబితాలో కలపాలని మాట్లాడిన మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ వైఖరిని తీవ్రంగా ఖండించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక తమ రాజకీయ లాభం కోసం ఆదిలాబాద్ మాజీ ఎంపి సోయం బాపూరావు ద్వార గిరిజన తెగల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టిందని మళ్లీ ఇప్పుడు బోయ వాల్మీకిలకు గిరిజనులకు మధ్య చిచ్చుపెట్టాలని చూడడం సిగ్గుచేటన్నారు. కేంద్ర ప్రభుత్వం గిరిజనులు ఎదగకుండా చేస్తున్న ఒక కుట్రలో భాగమే ఈరోజు పార్లమెంట్ సభ్యురాలి మాటలు అని అర్థమౌతుందన్నారు. వాల్మీకి బోయలను ఎస్టిలలో కలిపే ప్రయత్నం చేస్తే రెండు తెలుగు రాష్ట్రాలలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయండి

హుస్నాబాద్ రూరల్, మార్చి 12, ప్రభాతవార్త : హుస్నాబాద్‌లో మొక్కకొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని రైతు సంఘం నాయకులు, బిఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జీ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్‌తోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో మొక్కజొన్న పంట రైతుల చేతికి వచ్చిందని, ఇప్పటి వరకు కొరుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు దళారులకు తక్కువ ధరలకు విక్రయించుకుంటూ గిట్టుబాటు ధరను పొందలేక ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా హుస్నాబాద్‌లో మొక్కజొన్న కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులను నష్టపోకుండా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు దంత పరీక్షలు

సిద్దిపేట రూరల్, మార్చి 12, ప్రభాతవార్త : సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు ప్రాథమిక పాఠశాలలో బుధవారం తెలంగాణ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల ఆధ్వర్యంలో డాక్టర్ ఎ.అరవింద్‌కుమార్, డాక్టర్ రమలు విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించారు. దంత, నోటి ఆరోగ్యంనో స్మోకింగ్ డేపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ దంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మనిషి ఆరోగ్యంలో దంత ఆరోగ్యం ఎంతో ముఖ్యమన్నారు. చికిత్సలు అవరపమైన విద్యార్థులను సిద్దిపేటకు రెఫర్ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం స్వామి, కలకిరణ్, గోవర్ధన్, శ్రీనివాస్, సరిత, రాజనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌లను అదుపులోకి తీసుకున్న పోలీసులు

కొమురవెల్లిలో పోలీసు అదుపులో ఉన్న మాజీ సర్పంచ్‌లు

కొమురవెల్లి, మార్చి 12, ప్రభాతవార్త : పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మాజీ సర్పంచ్‌లు ఛలో అసెంబ్లీకి పిలుపునివ్వడంలో ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు మండల పరిధిలోని మాజీ సర్పంచ్‌లను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు స్వామిగౌడ్, కర్ణాకర్‌లు మాట్లాడుతూ మాజీ సర్పంచ్‌లకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించి నగ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

టివైఆర్ ఫౌండేషన్ చైర్మన్‌ను కలిసిన నేతలు

తలకొక్కుల రాజుకు పుష్పగుచ్చం అందజేస్తున్న పద్మశాల

మనూర్ పోలీసు ఠాణాలో మాజీ సర్పంచ్‌లు

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు
-మాజీ సర్పంచ్‌లు

మనూర్, మార్చి 12, ప్రభాతవార్త: పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా అక్రమ అరెస్టులు చేయడం ఏమిటని మాజీ సర్పంచ్‌లు ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లుల విడదల చేయాలని బుధవారం మాజీ సర్పంచ్‌లు అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్‌లు, నాయకులకు ఎస్ఐ శంకరయ్య ఆదేశాల మేరకు పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీసు ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు విఠల్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ మొండి వైఖరి విడనాడి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయకుంటే పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జనార్ధన్‌రెడ్డి, సుధాకర్, నర్సింలు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి
-ఉపాధి కూలీలతో అడిషనల్ పిడి బాలరాజ్

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న అడిషనల్ పిడి బాలరాజ్

కంగ్టి, మార్చి 12, ప్రభాతవార్త: జాబ్‌కార్డులు ఉన్న ప్రతి ఒక్కరు ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ పిడి జి.బాలరాజు సూచించారు. మండలపరిధిలోని చాప్ట(కె), కంగ్టిలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను బాలరాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలను బాలరాజు పలు సూచనలు చేశారు. పని ప్రదేశంలో తాగునీరు, నీడను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అధిక ఉష్ణోగ్రతతో జాగ్రతలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్లాంటేష్ మేనేజర్ మాణిక్‌కుమార్, ఏఈఓ నాగేశ్వర్‌రావు, ఎంపిడిఓ సత్తయ్య, ఏపిఓ నర్సింహా, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయాధికారి తనిఖీ

చిత్రియాల్లో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి వినయ్

పాపన్నపేట, మార్చి 12, ప్రభాతవార్త: రైతులు పంటల సాగులో ఆధునిక సాగుకు సిద్ధం కావాలని జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ అన్నారు. బుధవారం పాపన్నపేట, మండల పరిధిలోని చిత్రియాల్‌లలో డీసీఎంఎస్ ఎరువుల దుకాణాలను పరిశీలించి రికార్డులను తనఖీచేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి వినయ్ మాట్లాడుతూ వ్యవసాయ అధికారుల సూచనల మేరకు రైతులు పంటలను సాగు చేసుకుంటూ ఎరువులను వినియోగించాలన్నారు. రైతులకు నాణ్యమైన ఎరువులను అందించాలని దుకాణం నిర్వాహకులకు సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగమాధురి ఉన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ...

విద్యార్థుల స్వయం పాలన దినోత్సవం

రామాయంపేట, మార్చి 12, ప్రభాతవార్త : పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. రామాయంపేటలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం నవ్వాత్ ప్రమోద్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. డీఈవోగా పాండే, ఎంఈవోగా ప్రభాస్, హెచ్ఎంగా గౌరీష్, ఉపాధ్యాయులుగా ప్రసాద్, నందీశ్వర్ వ్యవహరించారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన చంద్రశేఖర్‌రెడ్డి

కంగ్టి, మార్చి 12, ప్రభాతవార్త: మండల పరిధిలోని బీంరా గ్రామానికి చెందిన ఉప్పరి బాలయ్య కుమారుడి వివాహ వేడుకలకు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. చంద్రశేఖర్‌రెడ్డితోపాటు నాయకులు కాశిపాటిల్, బాబు, తుకారాం, జానీ పాటిల్, రాజు, వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా కిండర్ గార్డెన్ డే

రామాయంపేట, మార్చి 12, ప్రభాతవార్త : పట్టణంలోని మంజీరా విద్యాలయంలో బుధవారం యూకేజీ విద్యార్థులకు కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రీ ప్రైమరీ ముగించుకొని ప్రైమరీ స్థాయిలోకి వెళ్లడం సందర్భంగా ఈ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వాసవి మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనంలోనే ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడం నేటితరం విద్యార్థుల అదృష్టంగా భావించాలన్నారు. విశ్వవిద్యాలయాలలో జరుపుకునేటటువంటి గ్రాడ్యుయేషన్ కార్యక్రమం ఘనంగా పాఠశాలలో నిర్వహించడం జరిగిందన్నారు. గ్రాడ్యుయేషన్ డ్రెస్‌లో పిల్లలను చూసి వారి తల్లిదండ్రులు ఎంతో ఆనందించారు. చైల్డ్ సీనియర్ మేనేజర్ అండ్ ట్రేనర్ స్కాలరి కార్యక్రమాన్ని నిర్వహణ రాజేశ్వరి మాట్లాడుతూ తల్లిదండ్రులు చేసే పనులను చూసి విద్యార్థులు నేర్చుకుంటారని, ఉపాధ్యాయులుగాని తల్లిదండ్రులుగాని వారిని చూసి ఆచరిస్తారని అన్నారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ మా పిల్లలను ఈ డ్రెస్‌లో చూడడం, ఈకార్యక్రమానినన చూడడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేష్‌కుమార్, కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి, వాసవి, స్వాతి, మౌనిక, మీనా, ప్రజ్ఞ, శ్రీశైలం, అనిల్, శ్రీనివాస్, అమూల్య పాల్గొన్నారు.

కిండర్ గార్డెన్‌డేలో పాల్గొన్న చిన్నారి విద్యార్థులు

ఎస్సీ వర్గీకరణవరకు ఉద్యోగ ఫలితాలు ఆపాలి

జహీరాబాద్‌లో దీక్షలు నిర్వహిస్తున్న ఎంఆర్‌పిఎస్ నేతలు

జహీరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ చేసేవరకు ఉద్యోగ ఫలితాలు నిలిపివేయాలని డిమాండ్‌చేస్తూ ఎంఆర్‌పిఎస్ నాయకులు నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారు. బుధవారం నియోజకవర్గ ఎంఆర్‌పిఎస్ ఇంచార్జి ఉల్లాస్‌మాదిగ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరవధిక దీక్షను నిర్వహించారు. దీక్షలో కూర్చున్న ఎంఆర్‌పిఎస్ శ్రేణులకు ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆయుధాల రాంచందర్, మమాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగలు పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంచందర్, అబ్రహం మాదిగలు మాట్లాడుతూ గత నోటిఫికేషన్లకు వర్గీకరణ వర్తింపచేస్తామని ఆగస్టు 1న శాసన సభలో రేవంత్‌రెడ్డి హామి చేశారన, చేసిన హామిని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ చట్టం వస్తుందని చెబుతూ చట్టం రాక ముందే ఉద్యోగ పరీక్ష ఫలితాలు విడుదల చేయడం మాదిగలను ద్రోహం చేయడం కాదా అని ప్రశ్నించారు. గ్రూప్ 1,2,3, ఎక్స్‌టెన్షననఆఫీసర్స్ మొదలైన ఉద్యోగ ఫలితాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మాలల కోసం మాదిగలను అన్యాయం చేస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో జె జైరాజ్ అరుంధతి సంఘం ఉపాధ్యక్షులు,మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ ఉపాధ్యక్షులు టింకు మాదిగ, జహీరాబాద్ ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు సుకుమార్‌మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి నర్సింహమాదిగ, దిలీప్‌మాదిగ, ప్రభాకర్‌మాదిగ, నిర్మల్‌మాదిగ, రాజు మాదిగ, పవన్ మాదిగ, మనోజ్ మాదిగ, లాజర్ మాదిగ, పవన్ కుమార్ మాదిగ,పుట్రాజ్‌మాదిగలు పాల్గొన్నారు.

అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన దృశ్యం

బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

జహీరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త: పదవీ కాలంలో గ్రామాభివృద్ధికి చేపట్టిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న బిఆర్ఎస్ నాయకులను, మాజీ సర్పంచ్‌లను పట్టణంలోని అతిథి హోటల్ వద్ద పోలీసులు అరెస్టు చేసి పోలీసు ఠాణాకు తరలించారు. అరెస్టయినవారిలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, తాజా మాజీ సర్పంచ్లఉ చిన్నరెడ్డి, విజయ్ తదితరులు ఉన్నారు.

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు

నాగల్‌గిద్ద, మార్చి 12, ప్రభాతవార్త: పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లి ముట్టడికి వెళ్లనున్న తాజీ మాజీ సర్పంచ్‌లను బుధవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీసు ఠాణాకు తరలించారు. అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచ్‌లు పండరి, విఠల్‌రావు పాటిల్, అంజిరెడ్డి, నందు సింగ్ ఉన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు వేస్తున్న దృశ్యం

జోగిపేట, మార్చి 10, ప్రభాతవార్త: అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయటం జరుగుతుందని హౌసింగ్ పిడి చలపతిరావు అన్నారు. బుధవారంనాడు మండల పరిధిలోని నేరెడిగుంట గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద అర్హులైన లబ్దిదారుల స్థలాలలో ముగ్గులువేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అర్హులైఉండి ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకాకపోతే ఆందోళన చెందవద్దని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన మార్గదర్శకాలను ఆయన లబ్దిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ మల్లేశం, ఎంపిడివో రాజేష్, ఎంపివో, ఏఎంసి ఛైర్మెన్ జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

పన్నులు కట్టి అభివృద్ధికి సహకరించండి
-మున్సిపల్ కమిషనర్ రఘు

గుమ్మడిదల, మార్చి 12 ప్రభాతవార్త: గుమ్మడిదల మున్సిపాలిటీలో మున్సిపల్ కమీషనర్ ఆదేశాల అనుసారం వేగవంతంగా ఇంటి పన్నులు చెల్లించాలని వార్డ్ ఆఫీసర్ ప్రభాకర్ సూచించారు. బుధవారం మున్సిపల్ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి ఇంటి పన్నును వసూలు చేశారు. మార్చి నెలాఖరులోపు మున్సిపాలిటీలో ఉన్నటువంటి అన్ని గ్రామాలలో ఇంటి యజమానులు ఇంటి పన్నులను చెల్లించాలని సూచించారు. కమీషనర్ ఆదేశాల మేరకు వార్డు ఆఫీసర్‌లు వారి సిబ్బందితో పాటు అన్ని గ్రామాలలో ఇంటి పన్ను వసూళ్లు వేగవంతం చేశారు. కార్యక్రమంలో వాడా ఆఫీసర్ ప్రభాకర్, సిబ్బంది జై చిత్ర, సరిత తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నును వసూలు చేస్తున్న వార్డ్ ఆఫీసర్ ప్రభాకర్

రిలే నిరహార దీక్షలో పాల్గొన్న అఖిల పక్షం నాయకులు

24వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

నర్సాపూర్, మార్చి 12, ప్రభాతవార్త : పట్టణంలో డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహాం దీక్షలు బుధవారంతో 24వ రోజుకు చేరుకుంది. దీక్షలో 12వ వార్డు నాయకులు కూర్చున్నారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు గోడ రాజేందర్, కుమ్మరి నాగేష్, మిరియాల చంద్రశేఖర్ గుప్తా మాట్లాడుతూ ప్యారానగర్ గ్రామ శివారులో నిర్మిస్తున్న డంపు యార్డును రద్దు చేసేవరకు ఉద్యమం ఆగదని తెలిపారు. నర్సాపూర్‌లో ఇన్ని రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వం వెంటనే డంపింగ్‌యార్డును రద్దుచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంద రమేశ్, జ్ఞానేశ్వర్‌గుప్తా, రవికుమార్, హోలియో దాసరి శాఖమూరి యాదగిరి, రాజ శేఖర్‌గౌడ్, జగన్, యాదుల, ఇమ్రాన్, బాబుజహాన్, తాహేర్, సాయిలు, శ్రీనివాస్, అజాం, అశోక్,సాబేర్, పాషా, ఖాసీం, రాజు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అఖండ హరినామ సప్త

సిర్గాపూర్, మార్చి 12, ప్రభాతవార్త: మండల పరిధిలోని అంతర్గాంలోని గజేంద్ర మోక్ష ఆశ్రమంలో గత వారం రోజులుగా కొనసాగుతునన శ్రీ అఖండ హరినామ సప్తకార్యక్రమాలు బుధవారంతో ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా శ్రీ కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ ఆశ్రమానికి చేరుకన్న భక్తులకు ప్రవచనాలు వినిపించారు. ప్రతి వ్యక్తి ధర్మంగా ఉండాలని,దర్మమే మానువడిని అన్ని వేళలా కాపాడుతుందని పేర్కొన్నారు. ఆధ్యాతిక చింతనతో కలిగే ప్రయోజనాలపై వివరించారు. సిర్గాపూర్ ఎస్ఐ వెంకట్‌రెడ్డి ఆశ్రమానికి చేరుకుని రుక్మిణి పాండురంగడి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి గజేంద్ర భాతరి మహారాజ్ ఆశీర్వచనాలు అందుకున్నారు. ఎస్ని గజేంద్ర భారతి మహారాజ్ ఘనంగా సన్మానించారు. ఆశ్రమానికి చేరుకున్నభక్తులకు కాలా ప్రసాదం అన్నదాన వితరణ చేశారు. కార్యక్రమంలో అవధూత మహారాజ, ఆనంద్‌మహారాజ్, జ్ఞానేశ్వర్‌మహారాజ్, మాజీ సర్పంచ్ రవి పాటిల్, అవుటి సంజీవులు, వెంకట్‌రెడ్డి, ట్రస్ట్ బాధ్యులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

స్వయం పరిపాలన దినోత్సవం దృశ్యం

వెల్దుర్తి, మార్చి 12 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎల్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి విద్యా బోధన చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరేందర్, అశ్విని పాల్గొన్నారు.

విద్యార్థులకు షీ టీమ్స్‌పై అవగాహన కార్యక్రమం

వెల్దుర్తి, మార్చి 12 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు షీ టీమ్స్‌పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య, షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ జి. దేవదాస్, కానిస్టేబుల్ స్వరూప, గంగామణి, రవి, ఉపాధ్యాయులు ధనరాజ్, వెంకటస్వామి, నర్సింహారెడ్డి, అమూల్య, నవనీత, సునీత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు షీ టీమ్స్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గ్రూప్-2లో సుస్మితకు రాష్ట్రంలో 2వ ర్యాంకర్

పాపన్నపేట, మార్చి 12,ప్రభాతవార్త: మండల పరిధిలోని అబ్లాపూర్‌కు చెందిన బాయికాడి సుస్మిత గ్రూపు-2 మహిళా విభాగంలో రాష్ట్ర స్థాయిలో రెండవర్యాంకు సాధించింది. మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో సుస్మిత 406.5 మార్కుల సాధించి రాష్ట్రస్థాయిలో 2వ ర్యాంక్ సాధించింది.ఇదిలా ఉండగా సోమవారం ప్రకటించిన గ్రూపు-1 ఫలితాల్లోనూ సుస్మిత 401 మార్కులు సాధించింది. ప్రస్తుతం సుస్మిత కొల్చారం గురుకుల పాఠశాలలో వీజేటీ(గణితం)గా విధులు నిర్వహిస్తోంది. గ్రూపు-2లో డిప్యూటీ తహసీల్దార్ పోస్టు వచ్చే అవకాశం ఉందని, గ్రూపు-1లో అయితే ఎంపిడిఓ పదవి దక్కే సూచనలు ఉన్నాయని సుస్మిత భావిస్తోంది. గ్రూపు-2కే తన ప్రాధాన్యత ఇస్తున్నట్లు సుస్మిత పేర్కొన్నారు. సుస్మిత భర్త శ్రీనివాస్ పాపన్నపేట మండలం జయపురం ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జిటిగా విధులు నిర్వహిస్తున్నారు. మెదక్ పట్టణంలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్‌లో విద్యను అందుకున్న సుస్మిత ఇద్దరు బాబులకు తల్లి. ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఇద్దరు పిల్లలను పోషిస్తూ కుటుంబ పోషణ బాధ్యతలు చేపడుతూ పోటీ పరీక్షల్లో రాంకులు సాధించిన సుస్మిత గ్రామస్థులు, బంధువులు, సన్నిహితులు, కుటుంబ సభ్యుల అభినందనలు అందుకుంటున్నారు.

18వ ర్యాంకు సాధించిన అర్జున్‌రెడ్డి...

పాపన్నపేట, మార్చి 12, ప్రభాతవార్త: మండల కేంద్రానికి చెందిన అర్జున్‌రెడ్డి గ్రూప్-2 పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో 18వ ర్యాంకు సాధించి సత్తా చాటుకున్నాడు. హవేలి ఘనపూర్ మండలం రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న అర్జున్‌రెడ్డి గ్రూప్-2లో 413.890 మార్కులు సాధించాడు.

ఆరు ఉద్యోగాలకు ఎంపికైన మనోహర్...

నారాయణఖేడ్, మార్చి 12, ప్రభాతవార్త: పోటీ ప్రపంచంలో ఒక ఉద్యోగం సాధించడమే గగనమైన ఈ రోజుల్లో ఏకంగా 6 ప్రభుత్వ ఉద్యోగుల సాధించి ఔరా అనిపించుకుంటున్నాడు మనోహర్. నియోజకవర్గంలోని ఉజలంపాడుకు చెందిన మనోహర్ పోటీ పరీక్షలు రాస్తే ఏకంగా ఫస్టు ర్యాంకు సాధించడం పరపాటిగా మారింది. పోటీ పరీక్షలు రాసి మనోహర్ ఏకంగా 6 ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. పేద కుటుంబంలో జన్మించి క్రమశిక్షణతో చదువుకుంటూ టిజిటి స్కూల్ అసిస్టెంట్, గ్రూపు-2, డిఎల్ పరీక్షలు రాసి రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడంలో మనోహర్ దిట్ట అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.మనోహర్ ఎందరో యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

ఖేడ్ యువతకు ఉద్యోగాలు కావాలి

నారాయణఖేడ్, మార్చి 12, ప్రభాతవార్త: నారాయణఖేడ్ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరోద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎసిపిఐయు నాయకులు కుమార్ సూచించారు. బుధవారం నారాయణఖేడ్‌లో కుమార్ మాట్లాడుతూ ఉపాధి లేక యువకులు పట్టణా లకు వలస పోతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నాయకులుచేసిన హామీలను అమలు చేయాలని సూచించారు. మధ్యలో చదువు మానేసిన విద్యార్థులకు వృత్తి విద్యా కోర్సులు అందు బాటులోకి తేవాలన్నారు. నారాయణఖేడ్ ప్రాంత సమస్యలను కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కుమార్ కోరారు.

పేదల సేవ పేగు బంధం కన్నా గొప్పది
-జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ మచ్చేందర్

నారాయణఖేడ్, మార్చి 12, ప్రభాతవార్త: ఆపదలో, అవసరంలో ఉన్న పేదలకు అందించే సేవ పేగు బంధం కన్నా గొప్పదిగా ఉంటుందని జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, వ్యవస్థాపకులు గుజ్జపు మచ్చేందర్ అన్నారు. పేదలను ఆదుకునేందుకే జిఎంఆర్ ఫౌండేషన్‌ను స్థాపించినట్లు చెప్పారు. ఫౌండేషన్ ద్వారా అనేక మందిని పలు రకాలుగా ఆదుకున్నామని గుర్తు చేశారు. కల్హేర్ మండలం రైతులకు మరోమారు సాగునీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.సాగునీరు అందక రైతులు ఒక ఎకరానికి రూ. 50 వేల వరకు నష్టపోయారని, నష్టపరిహారం అందించాలని ప్రభుత్వానికి సూచించారు. రైతులు రసాయన ఎరువులకు దూరంగా ఉంటూ సేంద్రీయ ఎరువలతో పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అందుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు.

పాఠశాలకు నీటి శుద్ధీకరణ యంత్రం అందజేత

మనూర్, మార్చి 12, ప్రభాతవార్త: మండల పరిధిలోని అతిమ్యాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామానికిచెందిన సతీష్‌కుమార 25వేల విలువగల నీటి శుద్ధీకరణ యంత్రంను బుధవారం బహుకరించారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన నీటి శుద్ధీకరణ యంత్రంతను మనూర్, నాగల్‌గిద్ద మండలాల విద్యాధికారులు రాజశేఖర్ శెట్కార్ , మన్మధకిషోర్‌లు ప్రారంభించి దాత సతీష్‌కుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవన్‌రాథోడ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ ఇందిరమ్మ, ఉపాధ్యాయులు మహేష్ కుమార్, వెంకట రమణి, శివకుమార్, నవీన్, గ్రామ ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్తుకు బానిసైతే జీవితం అంధకారమే

నారాయణఖేడ్, మార్చి 12, ప్రభాతవార్త: మత్తుకు బానిసైన వ్యక్తుల జీవితాలు అంధాకారమేనని జిల్లా పొగాకు నియంత్రణ సూపర్‌వైజర్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని బాచేపల్లి, మాసనపల్లి జిల్లా పరిషత్ పాఠశాలల్లో మత్తు పదార్థలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ బీడి, చుట్ట, సిగరేట్, జరదా తంబాకు, పాన్‌మసాలాలాంటి వాటికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని, వాటిని వినియోగిస్తే డబ్బులు ఖర్చు చేసుకుని అనారోగ్యాలను కొనుకున్నట్లు అవుతుందని హెచ్చరించారు. హపర్ టెన్షన్, నోటి క్యాన్సర్, శ్వాస కోశ, గుండెకు సంబంధించిన వ్యాధులు సంక్రమిస్తాయన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమాపానం చేస్తే సెక్షన్ 4 ప్రకారం నేరమని, రూ. 200 జరిమానా విధిస్తామన్నారు. పొగాకు ఉత్పత్తుల పోస్టర్లకు అడ్వర్టైజనలను వేయడం సెక్షన్ 5 ప్రకారం నరమని, అలా చేస్తే 2 సంవత్సరాల జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆరోగ్య సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈదులపల్లిలో రేణుకాచార్యుల జయంతి వేడుకలు

ఝరాసంగం, మార్చి 12, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఈదుపల్లి గ్రామంలో బుధవారం ఆది జగద్గురువు రేణుక చార్యుల జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామంలోని శ్రీరేవణ సిద్ధేశ్వర ఆలయంలో ధ్వజారోహణం చేసి గణపతి పూజస్వస్తి పుణ్యాహవచనము, శ్రీరేణుక చార్యుల వారికి రుద్రాభిషేకం, బిల్వార్చన పూజా, మమా మంగళహారతి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జయంతి పూజాలకు చేరుకున్న భక్తులు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో మాతృశ్రీ మఠం శివలీలమ్మ, రాచయ్య స్వామి,మాజీ సర్పంచ్ బసవరాజ్‌పాటిల్, నాగేష్ పాటిల్ నాగరాజ్‌పాటిల్, లింగం గౌడ్, పంరడినాథ్, రాజేశ్వర్, నవీన్ కుమార్, వెంకటసాయి తదితరులు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పాము కాటుతో వ్యక్తి మృతి

పాపన్నపేట, మార్చి 12, ప్రభాతవార్త: పాముకాటుకు గురై ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని లక్ష్మీనగర్‌లో జరిగింది. ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ కథనం ప్రకారం...గ్రామానికి చెంది వంగపాటి నాగరాజు(53) కూలీపనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అప్పుడడప్పు పాముల పట్టేవాడు. మంగళవారం సాయంత్రం కొత్తపల్లి గ్రామంలోని అనంత పద్మనాభ స్వామి ఫంక్షన్ హాల్‌లో పాము వచ్చిందని తెలుసుకుని పట్టేందుకు అక్కడికి వెళ్లాడు. కాగా పామును పట్టుకునే ప్రయత్నంలో చేతిపై పాము కాటువేసింది. ఇది గమనించిన ప్రజలు నాగరాజును చికిత్స నిమిత్తం మెదక్ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ వివరించారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

పాపన్నపేట, మార్చి 12, ప్రభాతవార్త: కుటుంబ కలహాలకు తోడు ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఒక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కొత్తపల్లిలో బుధవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన అవుసుల రాము(35) హైదరాబాద్‌లో కుల వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడన్నారు. కొన్ని రోజుల క్రితం స్వగ్రామమైన కొత్తపల్లికి వచ్చి ఆర్థిక ఇబ్బందులతో తరుచూ కుటుంబ సభ్యులతో గొడవలు పడుతూ వస్తున్నాడు. భార్య వేధింపులు భరించలేక వెల్డింగ్ కొట్టు వద్ద అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగ